www.aksharamtelugudaily.com

శుభం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం, 19 ఆగస్టు 2024 పేజీలు : 4

మన ఇసుక వాహనం ద్వారా

## ఇసుక సరఫరాకు చర్యలు



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- బుకింగ్ చేసిన 48 గంటల లోగా ఇసుక సరఫరా

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** మన ఇసుక వాహనం ద్వారా ఆగస్టు 19 నుంచి ఇసుక డెలివరీ పెద్దపల్లి సుల్తానాబాద్ మండలాలలో ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం విధానాన్ని ప్రారంభిస్తున్నామని, మన జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాలలో ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక సరఫరా కోసం ఆన్ లైన్ https://tgmiv.cgg.gov.in వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకోవాలని, మిగతా2 లో..

# అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల రక్తసంబంధం

# రాఖీ

ఓదెల /పెద్దపల్లి (అక్షరం న్యూస్)

రాఖీ పండుగ రోజు అన్నదమ్ములు అక్క చెల్లెలు కచ్చితంగా రాఖి ఎందుకు కడతారు. రక్షాబంధన్ పండుగ విశిష్టత గురించి ఈ పండుగ వెనుక ఉన్న రాష్ట్రాలు ఏంటో తెలుసుకుందాం హిందూ పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున శ్రావణ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి రాఖీ పౌర్ణమి అని పిలుస్తారు ఈ పవిత్రమైన రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరూ రక్షాబంధన్ వేడుకలను జరుపుకుంటారు ఈ పర్వదినాన సోదరీ సోదరీమణులంతా తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలా జరుపుకుంటారు ఒకప్పుడు ఉత్తర భారతానికి ఈ వేడుకలు ఉండేవి క్రమంగా క్రమంగా వేడుకలు దేశమంతా వ్యాపించాయి ఈ సందర్భంగా రక్షాబంధన్ రక్షాబంధన్ వేడుకలను ఎందుకని జరుపుకుంటారు ఈ రోజున తమ అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు ఖచ్చితంగా రాఖీ ఎందుకు కడతారు రాఖీ పండుగ ఉన్న రాష్ట్రాలు ఏమిటి అనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం రాఖీ అంటే రక్షణ అని అర్థం రక్షాబంధన్ రక్ష అంటే రక్షించడం బంధన్ అంటే సూత్రం అని అర్థం అందుకే ప్రతి సోదరీమణి తమ సోదరులకు రక్ష సూత్రం రక్షాబంధన్ కడతారు తమ సోదరులందరూ ప్రతి ఒక్క పనిలో విజయం సాధించాలని కోరుతూ వారి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటూ ఎర్రని దారాన్ని తయారుచేసి చేతికి కడతారు అదే సమయంలో వారికి ఏదైనా తీపి పదార్థం తినిపించి వారి నుదుట వీర తిలకం పెడతారు అనంతరం ఆరతి ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారు సోదరులు సైతం తమ సోదరికి జీవితాంతం ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని వాగ్దానం చేస్తారు అంతేకాదు వారికి నచ్చిన బహుమతులు సైతం ఇచ్చేస్తారు పురాణాల ప్రకారం రాఖీ పండుగ గురించి అనేక కథనాలు ప్రచారంలో ఉన్నాయి అందులో ఓ కథ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఇంద్రుని ఇంటిపై ఓ రాక్షసి దాడి చేసి ఆక్రమించుకుంది అప్పుడు ఇంద్రుని సతీమణి శశిదేవి తనకు సహాయం చేయాలని శ్రీ మహావిష్ణువు వద్దకు వెళ్లి వేడుకుంటుంది. అప్పుడు ఇంద్రుని కాపాడడానికి విష్ణువు తన మణికట్టు చుట్టూ ఉన్న పత్తిలో తయారు చేసి ఓ పవిత్రమైన దారాన్ని కట్టాలని సూచించాడు . 2లో..




బండ్లగూడ రిలయన్స్ స్మార్ట్ మాల్‌లో

# స్మార్ట్ మోసం

- ఎమ్మార్పీ ధర కంటే అదనంగా డబ్బులు తీసుకుంటున్న వైనం
- వినియోగదారులు నిలదీస్తే పొరపాటున జరిగిందంటూ సర్ది చెబుతున్న సిబ్బంది
- చర్యలు తీసుకోవాలని వినియోగదారుల కమిషన్‌ను కోరుతున్న కొనుగోలుదారులు




2లో..

# “కష్టజీవుల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టులే”

- అధికార బలంతో కాదు.. జనబలంతో కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెదాం...
- చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రతినిధ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రతినిధ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ(సీపీఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మిగతా2 లో..

# గోల్కొండ కోటపై మొట్ట మొదటి సారిగా జెండా ఎగరవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్





**-12 మందితో మొదలుపెట్టి 1200 మంది పోరాట యోధులను తయారుచేసిన పాపన్న గౌడ్**

**-374 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడిన బిజెపి కౌన్సిలర్**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 18 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణ పదవ వ వార్డు చిన్న బోనాల మరియు ముష్టి పెల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను స్థానిక బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ గోల్కొండ కోటపై మొట్టమొదటిసారిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జెండా ఎగరవేశారని అన్నారు. తెలంగాణ తొలి బహుజన రాజాధికార పోరాట యోధుడు భూస్వాముల పెత్తందార్ల అరాచకాలను మొగలాయ దౌర్జన్యాలను ఎదిరించి రాజాధికారం ఎవరబ్బా సొత్తు కాదని అందరిదని నిరూపించి తెలంగాణను కాపాడిన యోదుడని కొనియాడారు. ఆనాడు 12 మందితో పోరాటం మొదలుపెట్టి 1200 మంది పోరాట యోధులుగా తయారుచేసి గోల్కొండ కోటపై మొట్టమొదటిసారిగా జెండా ఎగరవేశారని అన్నారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 15% గౌడ్ అన్నలకు ఇవ్వాలని నిబంధన ఉన్నదని దానిని వ్యక్తిగతంగా కాకుండా సంఘాలకు ఇవ్వాలని గౌడ్ అన్నల లో ఎంతో మంది పేద కుటుంబాలు ఉన్నాయని సంఘాలకు ఇవ్వడం వలన వాళ్ల కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్ తో పాటు కొమిరే పెద్ద శ్రీనివాస్ గౌడ్, పల్లి దేవా లింగం గౌడ్, బుర్ర చంద్రయ్య గౌడ్, కొమిరే పరుశరాములు గౌడ్, రాగుల రాజు గౌడ్, పల్లి మల్లేశం గౌడ్, ఎదురుగట్ల అంజయ్య గౌడ్, చిన్న శ్రీనివాస్ గౌడ్, పల్లి రాములు గౌడ్, కొమరి శేఖర్ గౌడ్, కొమిరి అంజయ్య గౌడ్, కొమరే సంతోష్ గౌడ్, దొంతర వేణి రవి గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్, షేర్ పల్లి పరుశరాములు, నేరెళ్ల సంతోష్, గుర్రం ఆంజనేయులు, గుర్రం తిరుపతి, గుర్రం శ్రీనివాస్, వికృతి రాములు, గుర్రం చందు, బత్తిని తిరుపతి, గుర్రం లచ్చయ్య, నేరెళ్ల ఉదయ్ కుమార్, ఘనగోని పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కాచెల్లెళ్లు అన్నదమ్ముల రక్తసంబంధం రాఖీ

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడు శశిదేవి కోరిక మేరకు విష్ణుదేవుడు ఆ రాక్షసి నాశనం చేస్తాడు అప్పటినుంచి రాఖీ దారం ఉనికిలోకి వచ్చింది చరిత్రను పరిశీలిస్తే ప్రపంచం మొత్తాన్ని జయించడానికి చెప్పుకునే ది గ్రేట్ అలెగ్జాండర్ భారతదేశం వైపు దండయాత్రకు వచ్చిన సమయంలో పోరస్ అనే రాజు తనను అడ్డుకుంటాడు.

అయితే ఆ సమయంలో రాజు భార్య రోక్షణ తన భర్తను చంపదని కోరుతూ లేఖతో పాటు ఒక పవిత్ర ధారాన్ని అలెగ్జాండర్కు పంపుతుంది అది చూసిన అలెగ్జాండర్ ఆ రాఖిని గుర్తుంచుకొని ఆ రాజును చంపకుండా వదిలేస్తాడు మన దేశంలో ప్రతి పౌర్ణమికి అనేక పేర్లు ఉన్నాయి ఈ పండుగకు ఆయా రాష్ట్రాల్లో విభిన్నంగా జరుపుకుంటారు ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో రక్షాబంధన్ పిలుస్తారు సావని సలోనా అని కూడా అంటారు గుజరాత్లో పవిత్రోపణ మహారాష్ట్రలో నరలి పూర్ణిమ దక్షిణ భారతదేశంలో నార్కేల పౌర్ణమి అని పిలుస్తారు మహారాష్ట్రలో సముద్రం తీర ప్రాంతాల్లో ఈ పండుగ వేళ పోలీస్ అనే మత్స్యకారులు వరుణ దేవుడిని ఆరాధిస్తారు రాఖీ పండుగ వేల కొబ్బరికాయలను సాగరంలోకి విసిరి వరుణ దేవునికి ప్రత్యేకంగా పూజిస్తారు పశ్చిమబెంగాల్లో ఒడిశా రాష్ట్రంలో గులాన్ పూర్ణిమ పేరుట రాధాకృష్ణులను పూజించి ఆ తర్వాత మహిళలు తమ సోదరులకు రాఖీ కడతారు మన దేశంతో పాటు నేపాల్ ఇతర దేశాల్లో హిందువులు జైనులు సిక్కులందరూ ఈ పండుగ జరుపుకుంటారు

## మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరాకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక బుక్ చేసిన 48 గంటల లోగా డెలివరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టన్ ఇసుక సరఫరా కోసం పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి 1900 రూపాయలు, పెద్దపల్లి మండలం సబితం గ్రామానికి 2100 రూపాయలు, పెద్దపల్లి మండలానికి 1750 రూపాయలు, సుల్తానాబాద్ మండలానికి 1100 రూపాయలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. మన ఇసుక వాహనం వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం నుంచి ఇసుక డెలివరీ ప్రారంభిస్తామని తెలిపారు. మన ఇసుక వాహనం కాల్ సెంటర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఏర్పాటు చేశామని, ఇసుక బుకింగ్ లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ నెంబర్ 08728-223310, 08728-223318 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని , ఇతర ముఖ్య సమాచారం కోసం ఇంచార్జి అధికారి కే.శ్రీనివాస్ 9515977538 నంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బండ్లగూడ రిలయన్స్ స్మార్ట్ మాల్‌లో స్మార్ట్ మోసం


**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :** రిలయన్స్ స్మార్ట్ మాల్ స్మార్ట్ గా ప్రజలను మోసం చేస్తోంది. ఎమ్మార్పీ కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులను కొనుగోలుదారుల నుంచి వసూలు చేస్తున్నారు. ఇదేమని అడిగితే తెలివిగా తప్పు జరిగిపోయిందంటూ సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు. ఇలా ప్రతిరోజు ఎంత మందిని మోసం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బండ్లగూడ చౌరస్తా వద్ద రిలయన్స్ స్మార్ట్ మాల్ ఏర్పాటు చేశారు. పీరంచేరువు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తన వాచ్‌మెన్ ను రిలయన్స్ స్మార్ట్ మాల్ కు పంపించి నాలుగు ఆపిల్ (సేపు)లను తీసుకొని రావాలని తెలిపాడు. ఆ వాచ్ మెన్ నేరుగా మాల్ వద్దకు వెళ్లి నాలుగు ఆపిల్స్ ఉన్న ప్యాకెట్లు తీసుకొని కౌంటర్ వద్ద వెళ్లగా క్యాషియర్ రూ.225 రూపాయలు చెల్లించాలని తెలపడంతో 240 అందించి మిగతా 15 రూపాయలు తీసుకొని ఇంటికి వచ్చాడు. కొనుగోలు చేసిన ఆపిల్స్ ను యజమానికి తీసుకువచ్చి ఇచ్చాడు. దీంతో యజమాని ఆపిల్స్ ప్యాక్ తీసుకున్న దానిపై రూ.199 రూపాయల స్టిక్కర్ ఉండడంతో వాచ్మెన్ ను ప్రశ్నించాడు. మాల్ వద్దకు వెళ్లి 199 రూపాయల ఆపిల్స్కు 225 రూపాయలు ఏలా తీసుకుంటారో అడగమని పంపించాడు. దీంతో వాచ్మెన్ మాల్ వద్దకు వెళ్లి అడగగా ఏదో పొరపాటు జరిగిందంటూ పంపించి వేశారు. ఇలా ప్రతిరోజు మాల్ నిర్వాహకులు ఎంత మందిని మోసం చేస్తున్నారని అక్కడే ఉన్నా పలువురు అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కార్పొరేషన్ కు చెందిన అధికారులు తనిఖీ చేసి రిలయన్స్ స్మార్ట్ మాల్ కు పెనాల్టీ విధించాలని కోరుతున్నారు.

## "కష్టజీవుల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టులే"

(మొదటి పేజీ తరువాయి)

హాజరై అరుణ పతాక ఆవిష్కరణ చేసి, ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవుల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టులేనని, అధికార బలంతో కాదు..జనబలంతో కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెదామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు హాజరయ్యారు.



## సిఎం ఆర్ ఎఫ్ చెక్కుఅందజేత



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 18(అక్షరం న్యూస్) :** గంగారం మండలం లోని సిఎం ఆర్ ఎఫ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు అన్నారు గంగారం మండల కేంద్రంలో బస్టాడ్ ఆవరణలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ముడిగె విజయ్ గ్రామ అధ్యక్షులు చింత రవి ఆధ్వర్యంలో స్థానిక కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు సిఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముడిగె పోతయ్య బుర్క యాదగిరి ఈసం అశోక్ యువకులు తదితరులు పాల్గొన్నారు,

## సహోదరభావాన్ని బలోపేతంచేసే రక్షాబంధన్

**- ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి ఆగస్టు 18 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ అన్న చెల్లెలకు, అక్క తమ్ముళ్లకు, ప్రజలకు, ఆత్మీయ సోదర సోదరీమణులకు, ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు,అధికారులకు, అనాధికారులకు, ఆత్మీయులకు, శ్రేయభిలాషులకు రక్షా బంధన్ (రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని ఆప్యాయత ను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు. అక్కతమ్ముళ్ల , అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని, అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్ల వేళలా అండగా నిలబడుతారనే భరోసా భావన రాఖీ పండుగలో ఇమిడి ఉన్నదని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

## ఈ నెల 20 నుండి ఆరోగ్య మిత్ర ల సమ్మె బాట

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 18/అక్షరం న్యూస్:** ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని గత ఆరు మాసాలుగా ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇచ్చినా స్పందించని నేపథ్యంలో జూబ్లీహిల్స్ లోని ఆరోగ్యశ్రీ ట్ర స్ట్ కార్యాలయంలో సమ్మె నోటీసు అంద జేశామని ఆరోగ్య మిత్ర బృందం నాయకు లు సాయిబాబా తెలిపారు ఈ నెల20 నుం డి ఆరోగ్య మిత్ర బృందం సమ్మెకు వెళ్తున్నా మని తెలిపారు నోటీసునుఎగ్జిక్యూటివ్ ఆ ఫీసర్ రమేష్ కుమార్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆపరేషన్ డిపార్ట్మెంట్ రామకృష్ణకు కార్తిక్ రెడ్డి జిఎం అకౌంట్ డిపార్ట్మెంట్ గార్లకు అం దజేశామని తెలిపారు 25 జిల్లాల నుంచి వ చ్చిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో అధికా రులతో చర్చలు జరిగాయని తెలిపారు ఈ కార్య క్రమంలోసాయిబాబా అధ్యక్షుడు ఆ రోగ్యశ్రీ మిత్రల విభాగంప్రధాన కార్యదర్శి అల్లావుద్దీన్ ఆరోగ్యశ్రీ మిత్రల విభాగం తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 18 అక్షరం న్యూస్ :** బహుజన వీరుడు సర్దార్ సర్వయి పాపన్న 374వ జయంతి వేడుకలు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సముదాయ మందిరం లో అంగరంగ వైభవంగా జరిగాయి ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న చిత్ర పాఠానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో పాటు పెద్దపల్లి జిల్లా గౌడ ఆఫిసియల్స్ ప్రొఫైసినల్స్ అసోసియేషన్ గోపా జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్ తో పాటు జిల్లాకు చెందిన గౌడ సంఘాల నేతలు అధికారులు పాల్గొన్నారు

### మల్యాలలో..



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 18 అక్షరం న్యూస్:** మండలంలోని మల్యాల గ్రామంలో గౌడ కులబాంధ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడన్నలు మాట్లాడుతూ బహుజన ఆశాజ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ సామాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పాపన్న అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పంజాల సురేష్, జక్కే విష్ణువర్ధన్, మూడెం సదయ్య,వడ్లకొండ సాయిలు, ఆరేపల్లి శ్రీను, కామెడీ వినయ్, రాములు పాల్గొన్నారు.

## మానవత్వం మట్టి కలిసిపోతుంది

**- వేద పండితులు విజయ మారుతి శర్మ ఆవేదన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :** భారతదేశానికి ఏం జరుగుతోంది, రోజుకో విధానాలు, రోజుకో విషయాలు తెలియ వస్తుందని సాక్షాత్తు అంతర్జాతీయ అవార్డు గ్రహీతలు జాతీయ అవార్డు గ్రహీతలు మండల వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరిగే పరిస్థితులు బట్టి రాజ్యాంగ చట్టాలను మార్చాల్సిన పరిస్థితి వాటిలిందని, స్త్రీల పట్ల అనుచితంగా ప్రవర్తించే ప్రతి ఒక్క మృగాల్లను నిర్దాక్షణంగా అత్యంత కఠినంగా శిక్షించే విధంగా చట్టాలను తేవాలని, ఆడవారిపై చెయ్యి వేస్తే చెయ్యిని, కన్నేస్తే కన్నుని బహిరంగంగా ఖండించాలని, కోల్కతాలో జరిగిన సంఘటనఅత్యంత నీచమని,స్త్రీల పట్ల గౌరవం లేకపోవడం చాలా బాధాకరమని ,మన పుట్టుక కారణం ఒక ఆడదని , అటువంటి ఆడబిడ్డ, వైద్యురాలు పట్ల ఇంత దారుణానికి బడిగట్టిన మగాడిని నడిరోడ్డుపై ఆడవాళ్లు మర్మాంగాలను నరికి వేసే విధంగా చట్టాలను తీసుకొస్తే ఓ ఆడబిడ్డకు ఇటువంటి దుస్థితి వచ్చేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కసారి ఇటువంటి అఘాయిత్యాలపై దృష్టి సారిస్తే,కేంద్ర మహిళా మంత్రులు నిర్మల సీతారామన్, ద్రౌపతి మురుము,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికేఅత్యంత కీలక నిర్ణయం తీసుకోవాల్సిందే అని దమ్మపేట వేద పండితులు జాతీయ, అంతర్జాతీయ అవార్డు గ్రహీతలు డాక్టర్ విజయ మారుతి శర్మ ఆవేదన వ్యక్తం చేశారు.

# సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి





**అక్షరంన్యూస్:** బహుజన తొలి రాజ్యాధికార పోరాట యోధుడు, శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతిని పురస్కరించుకొని ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబేద్కర్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం అధ్యక్షుడు అబ్బగోని రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని కల్లు కాంపోండు నుండి డీజే ఆటపాటలతో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ నగర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్దకు చేరుకుని అయన విగ్రహనికి పూల మాలలు వెసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసిన గౌడ సంగం నాయకులు. గౌడ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ నిజాం నిరంకుశుత్వానికి వ్యతిరేకంగ బహుజనులను ఏకం చేస్తూ గోల్కొండ కోటను పాలించిన మొదటి బహుజన వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, మారగోని నాగరాణి వెంకటేశ్ గౌడ్, గుండ్రాతి కృష్ణ గౌడ్, కారింగుల శంకర్ గౌడ్, కారింగుల రాజు గౌడ్, బండకింది ప్రసాద్ గౌడ్, పెద్ది రమేష్ గౌడ్, మూల సోమయ్య గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, రేసు శ్రవణ్ గౌడ్, అబ్బాగోని మహేష్ గౌడ్, రవి గౌడ్, సాయి గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అమ్మాయిలకు రక్షణ కల్పించాలి



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్టు - 18 (అక్షరం న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ సందర్భంగా వేములవాడ సిఐ వీర ప్రసాద్ కి, ఎస్సై రమేష్ కి , పోలీస్ సిబ్బంది కి రాఖీ కట్టడం జరిగింది అనంతరం సిఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మహిళలకు ప్రభుత్వాలు, అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని అన్నారు .అనంతరం ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో అమ్మాయిలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని అత్యాచారాలకు పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని నిర్భయ లాంటి అనేక చట్టాలు వచ్చిన అవి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు ఈ దేశంలో అనేక రంగాలలో మహిళలు ముందుకు దూసుకుపోతున్నారని కానీ పాలకులు మాత్రం మహిళలను చిన్నచూపు చూస్తున్నారు పురుషుల్లో సమానంగా మహిళలను గౌరవించాలని విద్యారంగంలో సైతం మహిళలు పై స్థాయిలో ఉన్నారని అన్నారు రక్షాబంధన్ జరుపుకోవడం అంటే అన్న చెల్లెళ్లకు ధైర్యానికి ప్రతిరూపమని ఏ ఆపద వచ్చిన అమ్మాయిలకు, మహిళలకు అండగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కడారి శివ గర్ల్స్ కమిటీ నాయకులు రుచిత, లాస్య, వర్షిత ,కార్తిక, చైత్ర ,తదితరులు పాల్గొన్నారు.




## దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 18(అక్షరం న్యూస్):** దాడి ఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కోల సుమలత, అదే గ్రామానికి చెందిన గూళ్ల రాజు పై ఉన్న ఓ కేసులో ప్రత్యక్ష సాక్షి. ఈ మేరకు తన కేసులో సాక్ష్యం చెప్పవద్దంటూ శనివారం రాత్రి సుమలత ఇంటికి వెళ్లి రాజు గొడవపడ్డాడు. సాక్ష్యం చెప్తే నిన్ను చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. అదేరోజు అర్ధరాత్రి రాజు గొడ్డలితో సుమలత ఇంటికి వెళ్లి తలుపు తట్టాడు. సుమలత భర్త పోచయ్య తలుపు తీసేసరికి ఆవేశంగా ఇంట్లోకి ప్రవేశించిన రాజు, సుమలత కుటుంబంపై గొడ్డలితో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో సుమలత కొడుకు కోల వెంకటేష్ తలకి తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఆదివారం బాధితురాలు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

## అక్షరము...అక్షరం తెలుగు పత్రిక అభ్యున్నతికోసము



రచన కవి :-
మారుపాక కృష్ణ
(త్రిపుర సుందరి)
సేకరణ :- అక్షరం
తెలుగు దినపత్రిక
ఆర్సి ఇన్చార్జ్
తాటిపెల్లి నరసింహ
స్వామి
వేములవాడ.రాజన్న
సిరిసిల్ల

/వేములవాడ, ఆగస్టు - 18 (అక్షరం
న్యూస్):అక్షరము ఆర్బటములేనిది
అనంతమైనది,అద్భుతమైనది....ప్రపంచ్ఛాగములో
నివేదనైనది....క్షరముచైతన్యమైనది
రానిది,నిజాలను నిప్పుల్లా బహిర్గతము
చేయగలిగినది అక్షరము ఆవేశములేనిది
ఆదర్శమైనది....అణగారిన గుండెను
అడుగై కదిలించగలది....అక్షరము అంకితమైనది
ఆలోచనలకు హద్దులులేనిది ఎవరిమధ్య
అరమరికలు లేనిది....ప్రణమిల్లె శిరస్సులకు
ప్రాకారమైనది అక్షరము అభ్యుదయమైనది అశేష
జనవాహినికి శ్వాసైనది
లక్ష్యసిద్ధికి బీజక్షరమైనది లక్షల బావలకు
పుస్తకమైనది
అక్షరము....శయాలకు వేదికైనది ఆచరణకు
చరణమైనది
అంతరంగములో కిరణమైనది
అంతటచూపై విస్తరిస్తున్నది..
అక్షరము మనిషి మనుగడకోసము
అక్షరము జనవిజ్ఞాణ వైభవముకోసము
అక్షరము సర్వజీవ రక్షణకోసము....
అక్షరము సరస్వతి ఉపాసనకోసము....
అక్షరము చదువుకోసము
నవ సమాజము కోసము,ప్రజా వికాసము కోసము
విశ్వ పరిమళాల కోసము...కీర్తిచంద్రికల
వెన్నెలకోసము..
అక్షరము....అక్షరము పత్రిక అభ్యున్నతికోసము
అక్షరము....అంకురమై మొలకెత్తే నిరంతర
విద్యకోసము
అక్షరము....మనకోసము...చీకటినితరిమె
కాంతికోసము
చిరుదీపాలు వెలిగించే స్ఫూర్తికోసము...
అక్షరము....చిరస్మరణీయ కీర్తికోసము
బ్రతుకుపోరాట ముఖచిత్రము కోసము
అక్షరము....తేజోమయ జీవనముకోసము
తేట తెల్లమైన తెలుగు వెలుగుకోసము
తెల్లారితే నిను పలకరించే నవ
చైతన్యముకోసము....

# ఆగిన చదువు కొనసాగింపుకు 'ఓపెన్ స్కూల్'

**- ఓపెన్ స్కూల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్.**
**- ప్రవేశాల దరఖాస్తుల ఆహ్వానం.**
**- అందరూ అందరికీ విద్య ప్రభుత్వ ధ్యేయం.**
**- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్టు - 18 (అక్షరం న్యూస్):** మధ్యంతరంగా ఆగిన విద్యను కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ అవకాశం కల్పిస్తుందని దూర విద్యా విధానంలో కొనసాగే ఈ అవకాశాన్ని చదువుకోవాలని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఓపెన్ స్కూల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్లో విద్యనభ్యసించి పొందిన సర్టిఫికెట్లు రెగ్యులర్ సర్టిఫికెట్లతో సమానంగా అన్ని ఉద్యోగ పదోన్నతుల్లో ఉపయోగపడతాయని అన్నారు. సీనియర్ అడ్వకేట్ దేవేందర్ మాట్లాడుతూ అక్షరాస్యతను పెంచుతూ పనితోపాటు చదువుకోవాలని వారికి ఓపెన్ స్కూల్ చక్కని అవకాశం అని పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ మహిళలకు, పలురకాల వృత్తుల్లో, వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశమన్నారు. దీనిలో 10వ తరగతి తో పాటు ఇంటర్మీడియట్ మధ్యంతరంగా ఆగిపోయిన వారికి ఈ విద్యా సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల.

# బహుజన ధీరుడు సర్దార్ పాపన్న పట్టుదల ఆదర్శం





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 18:** నాల్గు శతాబ్దాల క్రితం బహుజనులను ఏకంచేసి పాలకులను ఎదురించి పోరాడి గెలిచిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న పట్టుదల ఏ తరానికైనా ఆదర్శం అని "గోపా" రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్రేముల యాదగిరి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా రఘునాథపల్లి మండలం లోని మండెలగూడెం గ్రామంలో ఆదివారం రోజున 15 మంది కల్లు గీత కార్మికులను శాలువ మెమొంటోలతో కుర్రేముల యాదగిరి గౌడ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న గోపా జనగామ జిల్లా గౌరవ అధ్యక్షుడు కన్నా పరశురాములు, గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ ,పూర్వ అధ్యక్షులు అంబటి రాజయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు బత్తిని భిక్షపతి, కార్యదర్శి గొట్టిపర్తి మధుసూదన్, బత్తిని సత్తయ్య , బత్తిని అంజయ్య, ఎన్. బుచ్చయ్య, శిహెచ్ లక్ష్మయ్య , బాల్నే కుమార్, మాజీ సర్పంచ్ టి. సత్య నారాయణ, బోనాసి కొమురయ్య, ద్యాగాల రాజశేఖర్, ఆకుల వినోద, పి. యాదగిరి, టీ. భాస్కర్, ఎన్.రంజిత్, బి. రాజేష్, ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారుద.

# ఎన్టిపిసి గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు





**జ్యోతి నగర్ ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 37 4 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ పట్టణ గౌడ బాంధవులు మరియు పట్టణ బహుజన వర్గాల ప్రజలు ఐక్యంగా ఏర్పడి ఉదయం 10 గంటలకు మేడిపల్లి సెంటర్ నుండి బి పవర్ హౌస్ గడ్డ వరకు ఊరేగింపుగా వెళ్లి తమ ఆరాధ్య దైవం తెలగాణ ముద్దు బిడ్డ బహుజన బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి తిరిగి మేడిపల్లి సెంటర్ చేరుకున్నారు. మహిళలు యువకులు పెద్దలు బైక్ ర్యాలీతో మేడిపల్లి సెంటర్



కి వచ్చారు. మేడిపల్లి సెంటర్ లో స్టేజీ వద్ద సర్దార్ పాపన్న గౌడ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలలో భాగంగా కేక్ కటింగ్ చేసి, మిఠాయిల పంపిణీ చేశారు. పరస్పరం ఒకరినొకరు అభినందించుకున్నారు. సర్వాయి పాపన్న గురించి చర్చించుకున్నారు. తిరుమల సురేందర్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న వీరోచిత పోరాటాన్ని వివరించారు .

ఈకార్యక్రమంలో బందారపు యాదగిరి గౌడ్, తిరుమల సురేందర్ గౌడ్, బొడిగె భరత్ గౌడ్, పొన్నం విజయ్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, ముసినం రాజు గౌడ్, బుర్ర శ్యాం గౌడ్, రంగు దుర్గాప్రసాద్ గౌడ్, దుద్దెడ నర్స గౌడ్, పార్నాల దేవేందర్ గౌడ్, బుర్ర రాజయ్య గౌడ్, చట్ల కనకయ్య గౌడ్, నాగుల ప్రసాద్ గౌడ్, బుర్ర నరేష్ గౌడ్, మురళీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా**



**శేరిలింగంపల్లి ఆగస్టు 18 అక్షరం ప్రతినిధి:** కొండాపూర్ డివిజన్ అక్క, చెల్లెళ్లకు శ్రీ రామ్ నగర్ కాలనీవాసులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా, చెల్లెల్ల అనురాగ బంధం మరింత బలపడే రోజు.. అమ్మ చూపించే ప్రేమ, నాన్న కనబరిచే భద్రత కలిపి ప్రతిబింబించే రూపం అన్న. రాకా అంటే నిండు పున్నమి. నిండుపున్నమి రోజు ధరించే రక్షకు రాఖీ అని పేరు. ఈ రక్షాబంధనంలో దాగిన మూడు పోగుల దారం..మూడు ముడులు...ఆరోగ్యం, ఆయువు, సంపదకు సంకేతం. చిరునవ్వుకు చిరునామావిమంచిమనసుకి మారురూపానివి మమతలకు ప్రాకారానివి ఆప్యాయతకు నిలువెత్తు రూపానివి అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా తెలిపారు.

## అత్యాచారానికి పాల్పడిన నిందితుల్ని ఉరితీయాలి

**-ట్రైనీ డాక్టర్ మృతి కి మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న మహిళలు**



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 18 (అక్షరం న్యూస్):** కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై హత్యాచారానికి పాల్పడ్డటువంటి రేపిస్టులకు ఉరిశిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి సంబందించిన మహిళా సంఘం సభ్యులు డిమాండ్ చేసారు. కలకత్తా లో జరిగిన హత్యాచారం పై స్పందించిన మహిళలు ఆదివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలను బతకానిద్దాం... కాపాడుకుందాం...ఆడపిల్ల లేని సమాజం.. అమ్మలేని అనాద వంటిదని ప్లకార్డులు చేతబట్టుకొని సుమారు 50 మందికి పైగా మహిళలు, ఆడపిల్లలు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ తీసారు. సంఘం అధ్యక్షులు ఆవుల రాధ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఒక ఆడపిల్లను అమానుషంగా హత్యాచారం చేయడం చాలా దారుణమని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లయినా కూడా ఆడపిల్లలకు ఇంకా స్వేచ్ఛ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.విద్యార్థిని సంగుపట్ల ప్రవల్లిక మాట్లాడుతూ ఆడపిల్లలపై, మహిళపై ఎక్కడ అఘాయిత్యాలు జరిగినా సభ్య సమాజం స్పందించాలని డిమాండ్ చేసారు.నిందితులకు శిక్షలు పడేవరకు పార్టీలకు సంబంధం లేకుండా పోరాడాలని రాజకీయ నాయకులను కోరారు.వివో సంఘాల అధ్యక్షులు వేములవాడ పుష్ప,ఆవుల అనిత, చెవుల మనెమ్మ, గాండ్ల మంజుల, ఆసిరి ప్రేమలత,గోనెల అనిత పాల్గొన్నారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎడ్ల భూంరెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి, దావు సంపత్ రెడ్డి, గుజ్జుల ప్రణీత్ రెడ్డి,గుండి భూమయ్య, పండుగ రాజయ్య తదితరులు ర్యాలీ లో పాల్గొని మద్దతు ప్రకటించారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి ఆగస్టు 18 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలందరికీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు. తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలందరికీ రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని తెలిపారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.